# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

## తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

సోమవారం, 16 అక్టోబర్ 2023


## హుజూర్నగర్ జనసేన ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: తెలంగాణ, హుజూర్నగర్ నియోజకవర్గం, మేళ్లచెరువు మండల పరిధిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో హుజూర్నగర్ నియోజవర్గం కూడా పోటీలో ఉంటుందని, జనసైనికులు అందరూ ఇప్పటినుండే ఎన్నికలలో నిమగ్నం అవ్వాలని గ్రామస్థాయిలో తిరుగుతూ ఉన్న పార్టీ యొక్క ఓటు బ్యాంకు ను పెంచాలని కార్యకర్తలకు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండలం నాయకులు సురేష్, మహేష్, భార్గవ్, శ్రీకాంత్, సిద్ధు, పవన్, రాంబాబు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## రామగుండంలో జనసేన పాదయాత్ర

శతఘ్ని న్యూస్: తెలంగాణ, రామగుండం నియోజకవర్గం, పాలకుర్తి మండలం, కుక్కల గూడూరు గ్రామంలో రామగుండం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మూల హరీష్ గౌడ్ జనసేన పాదయాత్ర నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లు తెలియజేస్తూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని జనంలోకి జనసేన కార్యక్రమం ద్వారా నియోజకవర్గం ఇంచార్జ్ మూల హరీష్ గౌడ్ గడపగడపకు వెళుతూ ప్రజలను కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో రామగుండం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై జనసేన పార్టీ పోరాడుతుందని ప్రజల తరపున నిలబడుతుందని రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు బూస శ్రీనివాస్, వీర మహిళ నాయకురాలు కానీగంటి మంగ, అవునగంటి సాయి, గ్రామ అధ్యక్షుడు ఒబ్బిడి రమేష్, అవునగంటి సాయికుమార్, కానిగంటి మంగ, ముక్కెర రమేష్, దారవేని కుమార స్వామి, అంకతి ప్రదీప్, అందుగుల రాజేష్, బియ్యాల అభి, అందుగుల అభి, కంది అంజి, బండారి కార్తీక్, పవన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్ల, కురుమలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం: మేరుగు శివ కోటి యాదవ్

శతఘ్ని న్యూస్: తెలంగాణ, నర్సంపేట నియోజకవర్గంలో "జనంతో జనసేన" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ మేరుగు శివ కోటి యాదవ్ గొల్ల, కురుమలను కలిసి వారితో చర్చించి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గొల్ల, కురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ అందలేదని, నియోజకవర్గంలో రెండవ విడతలో 6041 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం 138 మందితో డి.డి కట్టించి 54 మందికి అందచేసి చేతులు దులుపుకోవడం విడ్డూరమని, గత ఎన్నికల్లో ప్రతి కులస్తులకు ప్రభుత్వం తరపున కుల సంఘ భవనాలు నిర్మిస్తానని హామీ ఇచ్చి, గెలిచాక అధికార పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే విస్మరించారని, ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ కులాల వారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విభజించి పాలిస్తుందని, కులాలు కలిపే ఆలోచనా విధానం జనసేన పార్టీ సిద్ధాంతమని జనసేనకు ఒకసారి అవకాశమివ్వాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గద్దల కిరణ్, బర్ల నాగరాజు, చెన్నూరి దామోదర్, జనసేన నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, రాపోలు సురేష్, నర్మెట్ట రాజేష్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లిలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: తెలంగాణ, సత్తుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లి కళాభారతి ఆడిటోరియంలో క్రియాశీల సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి వివిధ మండలాల నుండి కార్యకర్తలు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు శివాజి మిరియాల, ప్రధాన కార్యదర్శి కొమ్మగిరి శరత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర గుప్త, అనిల్ సూరిశెట్టి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జబీర్ సయ్యద్, విద్యార్థి విభాగ నియోజకవర్గ నాయకులు కౌశిక్, సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి శివ, వైస్ ప్రెసిడెంట్ సింగపోగు అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణు నూతల అనూష, దార్ల రవి వర్మ, సెక్రటరీ సైఫ్ అలీ ఖాన్, వలపుల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికులే అసలైన ప్రజా నాయకులు: ముకుంద నాయుడు


శతఘ్ని న్యూస్: తెలంగాణ, వనపర్తి నియోజకవరర్గం, పెబ్బేర్ మండల పరిధిలోని బునాదిపురం గ్రామములోని జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లను అందించామని వనపర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు కార్యకర్తలను తయారుచేసుకొని మోస్తుంటే మొదటి సారిగా కార్యకర్తలు తమ పార్టీని ఒక జనసైన్యంగా, సైనికులుగా మారి పార్టీని బలంగా తయారుచేసుకుంటూ తమ అధినేతకు పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి స్వంత సంపాదన పెట్టుబడిగా పెడుతూ మార్పు కోసం పవన్ కళ్యాణ్ గారితో కలిసి జనం కోసం రాబోయే భవిష్యత్ తరాల అభివృద్ధి కొరకు నేటి జీవితాన్ని నూతన వ్యవస్థ కొరకై పాటుబడుతున్నారు అని పేర్కొన్నారు. విప్లవాత్మక మార్పులకై ముందడుగు వేస్తున్న జనసైనికుల సంక్షేమం కొరకు పార్టీ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తూ కుటుంబ భరోసా కల్పిస్తుందని తెలిపారు. అందరూ జన సైనికులు ప్రజా హితవు కోరుతూ ముందడుగు వేయాల్సిన సమయమని అవినీతి, స్వార్థమే రాజ్యంగా మారుతున్న వ్యవస్థను మార్చుకోకపోతే భవిష్యత్ కాలం అంధకారమే అని యువకులు ఈ విషయంలో భాధ్యత తీసుకొని నవ సమాజ నిర్మాణానికి సమయం కేటాయించాలని సమాజం అంతా ఒకే కుటుంబంగా తలిచి బాగుచేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ మండల నాయకులు విజయ్, కురుమూర్తి బునాదిపురం గ్రామ ముఖ్య నాయకులు ఎల్లస్వామి, నరసింహ, రాముడు, యశ్వంత్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 16 అక్టోబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం




స్వయం ఉపాధి అవకాశాలు
వృత్తి వ్యాపార అవకాశాలు
అభివృద్ధి పథకాలు
కల్పించే దిశగా ప్రయత్నం చేసే
నాయకులను ఎంచుకోండి

గాజు గ్లాసు గుర్తుకే మన ఓటు
VOTE FOR GLASS

బంగారు తెలంగాణ లో
రేషన్ కార్డులు ఎక్కడ?
ఇంటింటికి ఉద్యోగం ఎక్కడ?
నిరుద్యోగ భృతి ఎక్కడ?
వితంతు పెన్షన్లు ఎక్కడ?
కళ్యాణ లక్ష్మి ఎక్కడ?

ఏ ఉచిత హామీ అయినా
గ్యారంటీఅయినా
పథకం అయినా
అది ప్రజల సొత్తే !!
ప్రతి స్కీము ఒక స్కామే

**విద్యా - ఆరోగ్యం - ఉద్యోగం - వ్యాపారం - రాజకీయం**
**సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడమే జనసేన లక్ష్యం**

నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఒకోసారి ఒక్కో పార్టికి అలా ప్రతి పార్టీకి అవకాశం ఇచ్చారు
ఈసారి అతి సామాన్య మధ్య తరగతి కుటుంబం నుండి మీలో ఒకరిగా వచ్చిన
చదువుకున్న మీ ఇంటి ఆడబిడ్డకు అవకాశం ఇవ్వండి

**పారదర్శకత - బాధ్యతతో కూడిన అవినీతిరహిత పాలన అందిస్తాం**

## నిహారిక నాయుడు - ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి


Reach us on NiharikaJSP NiharikaJSP NiharikaJSP niharikanaidujsp@gmail.com 7036038525 / 8099072172






# జనసేనతో నా ప్రయాణం ...

**"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!**

**సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీ స్థాపించిన నాటి నుండి అధినేత ఆశయాలను మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్ళేందుకు అహర్నిశలు కృషి చేస్తూ... 2017లో సూర్యాపేటలో జరిగిన జనసేన క్రియాశీల కార్యకర్తల ఎంపికలో పార్టీ ఉపాధ్యక్షులు బి.మహేందర్ రెడ్డి గారు నిర్వహించిన మౌఖిక పరీక్ష విధానం ద్వారా ఎంపికై, 2019 జడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన నుండి పోటీచేసి 1500 పైగా ఓట్లతో మూడవ స్థానం నిలిచి, కరోనా కష్టకాలంలో నిరాదరణకు గురైన వృద్ధులకు 45 రోజులపాటు అండగా నిలిచి, కరోనా సమయంలో చేసిన సేవలకుగాను బహుజన సాహిత్య అకాడమీ వారిచే "జాతీయ సేవారత్న అవార్డు" కు ఎంపిక కాబడి, సాధారణ క్రియాశీలక సభ్యుడిగా ప్రయాణం ప్రారంభించి నేడు తెలంగాణలో "స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి" గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన "గాదె పృథ్వి"గారితో ఈనాటి మన "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో ఆయన ప్రయాణం ఎపుడు ప్రారంభమయ్యింది? ఎలా ప్రారంభమయ్యింది? అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.**




**శతఘ్నిన్యూస్:** నమస్కారం పృథ్వి గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపధ్యం గురించి చెప్పండి?
**పృథ్వి:** నమస్తే అండి... నా పేరు గాదె పృథ్వి. నేను ఉద్యమాల గడ్డ కాకతీయ యూనివర్సిటీలో రెండు పీజీలు (మాస్టర్స్ ఇన్ మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం మరియు ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) చేశాను. ప్రస్తుతం లా రెండవ సంవత్సరం చదువుతున్నాను. మాది ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని తానేదార్ పల్లి అనే గ్రామం. నా తల్లిదండ్రులు గాదె శాంత – భాస్కర్ లు, మాది సాధారణ మధ్యతరగతి కుటుంబం. మా తల్లి దండ్రులు వ్యవసాయం చేస్తారు. భార్య వర్ష గృహిణి.


**శతఘ్నిన్యూస్:** జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?
**పృథ్వి:** నేను డిగ్రీ చదువుతున్న రోజుల్లో అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు హైటెక్స్ లో పార్టీ ఆవిర్భావసభ పెడుతున్నారని తెలిసి వెళ్ళాను. ఆరోజు వారు మాట్లాడిన మాటలు నన్ను రాజకీయాల్లోకి ఆసక్తి కనపరిచాయి. ఒక రకమైన బాధ్యత నేర్పించాయి. 2017లో వరంగల్ జిల్లా జనసేన పార్టీ ఔత్సాహికుల ఎంపిక జరిగినపుడు నేను పరీక్ష విధానం ద్వారా కంటెంట్ రైటర్ గా ఎంపికయ్యాను. తర్వాత సూర్యాపేటలో జరిగిన జనసేన క్రియాశీల కార్యకర్తల ఎంపికలో పార్టీ ఉపాధ్యక్షులు బి.మహేందర్ రెడ్డి గారు నిర్వహించిన మౌఖిక పరీక్ష విధానం ద్వారా ఎంపికై జనసేనపార్టీ క్రియాశీల జనసైనికుడిగా పనిచేస్తున్నాను. ఈ ప్రయాణంలో జనసైనికుడిగా మొదలై జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి శ్రీ నేమూరి శంకర్ గౌడ్ గారి ప్రొద్బలంతో జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీలో స్థానం, నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను.



**శతఘ్నిన్యూస్:** అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?
**పృథ్వి:** అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద ఉన్న అభిమానం నన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది. చదువుకున్న వారు రాజకీయాల్లో లేకుంటే పాలన తప్పుదారి పడుతుందని రాజకీయల్లోకి రావడం జరిగింది. రాజకీయాలోకి రావడానికి ఇద్దరు కారణం ఒకరు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మరొకరు అధినేత పవన్ కళ్యాణ్ గారు. డా.బి.ఆర్ అంబేద్కర్ గారు స్ఫూర్తినిస్తే అధినేత పవన్ కళ్యాణ్ గారు ఆదర్శంగా నిలిచారు. వారిని ఆదర్శంగా తీసుకొని కరోనా కష్టకాలంలో భయంకర కరోనాకు భయపడకుండా లాక్ డౌన్ వల్ల కష్టాల్లో ఉన్నవారికి నిత్యావసర వస్తువులు, నిరాదరణకు గురైన వృద్ధులను గుర్తించి సుమారు 45 రోజులు ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఆ సేవలు గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ వారు జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు అక్టోబర్ 15 న న్యూఢిల్లీలో జరిగిన బహుజన రైటర్స్ 4వ జాతీయ సమావేశంలో ప్రధానం చేయడం జరిగింది. ఇది కేవలం అధినేత మాలో నింపిన సేవాగుణానికి నిదర్శనం.

**శతఘ్నిన్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?
**పృథ్వి:** అగ్ర నటులుగా ఉజ్వల భవిష్యత్తు ఉన్నా కూడా వాటిని కాదని సమసమాజ స్థాపనకై వారు పోరాడుతున్న విధానం నాకు వారి వెంట నడవాలనిపించింది. వారు రాజకీయాల్లో నూతన విప్లవానికి నాంది పలికారు. సామాన్య యువతతో రాజకీయం చేస్తానని దృఢ సంకల్పంతో నాలాంటి యువతను నాయకులుగా తీర్చిదిద్దారు. వారు ఆశయానికి నేను నిదర్శనం. ఎలాంటి రాజకీయ అనుభవం లేని నేను ఈరోజు నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్నాను.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




సోమవారం, 16 అక్టోబర్ 2023



**శతఘ్నిన్యూస్:** తెలంగాణాలో ఎన్ని నియోజకవర్గాలలో పోటీచేస్తున్నారు?
**పృథ్వి:** తెలంగాణలో 32 నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేస్తుందని పార్టీ పెద్దలు ఇప్పటికే ప్రకటించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జులను కూడా నియమించడం జరిగింది. ఏదైనా మార్పులు జరగవచ్చు. ఖచ్చితంగా అయితే తెలంగాణలో జనసేన బరిలో ఉంటుంది.

**శతఘ్నిన్యూస్:** తెలంగాణాలో కూడా ఎవరితోనైనా పొత్తుతో వెళ్తున్నారా లేక ఒంటరిగానే పోరుకి సిద్ధమా?
**పృథ్వి:** ఇప్పటివరకు అయితే మేము ఒంటరిగానే బరిలో దిగేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాము. పొత్తుల అంశాలలో అధినేత పవన్ కళ్యాణ్ గారిదే తుదినిర్ణయం.

**శతఘ్నిన్యూస్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జనసేనకు ప్రజాదరణ ఎలా ఉంది?
**పృథ్వి:** జనసేనకు మా నియోజకవర్గంలో ప్రత్యేక ఆదరణ ఉంది. ఎందుకు అంటే అతి సామాన్య యువకుడైన నన్ను ఈ స్థాయిలో నిలిపిన అధినేత పవన్ కళ్యాణ్ గారి మీద, జనసేనపార్టీ స్థానిక ప్రజల్లో అపార గౌరవం సంపాదించింది. 2019 జడ్పీటీసీ ఎన్నికల్లో 1500 పైగా ఓట్లతో మూడవ స్థానం కల్పించారు. నాటి నుండి ప్రజల్లోనే ఉన్నందున నేడు నియోజకవర్గంలో ఇంకా ఆదరణ పెరిగింది.




**శతఘ్నిన్యూస్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న సమస్యలు ఏమైనా గుర్తించారా? గుర్తిస్తే వాటికి పరిష్కారం?
**పృథ్వి:** ప్రధానంగా ఇక్కడ నిరుద్యోగ సమస్య ఉంది. పాలకుల అసమర్థత వల్ల అభివృద్ధికి మా ప్రాంతం ఆమడ దూరంలో ఉంది. నియోజకవర్గ అభివృద్ధికి జనసేన దగ్గర ఒక ప్రణాళిక ఉంది. అది ప్రజల్లోకి వెళ్లి వివరిస్తాం.

**శతఘ్నిన్యూస్:** జనసేన సిద్ధాంతాలపై మీ అభిప్రాయం?
**పృథ్వి:** దేశ రాజకీయాల్లో జనసేన అనేది ఒక మైలురాయి. ఏడు సిద్ధాంతాలు ఒక్కోటి పరిశీలిస్తే సమాజం పట్ల అధినేత ఆలోచన విధానాన్ని తెలియజేస్తుంది. మకిలి పట్టిన వ్యవస్థలో ఈ సిద్ధాంతాలు అమలు కావడానికి కాస్త సమయం పట్టొచ్చు కానీ అమలు అయితే దేశం వేరేలా ఉంటుంది.

**శతఘ్నిన్యూస్:** జనసేనాని తలపెట్టినటువంటి కౌలురైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?
**పృథ్వి:** కౌలురైతు భరోసా యాత్రతో ఏపీలో జనసేన గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. అధినేత పవన్ కళ్యాణ్ గారు సొంత డబ్బుతో కౌలు రైతు కుటుంబాలకు భరోసాగా నిలవడం అనేది చరిత్రలో నిలుస్తుంది. రైతులకు ఇది చేస్తాం, అది చేస్తాం అని ఎన్నో పార్టీలు చెప్పాయి. జనసేన చేసి చూపించింది.



**శతఘ్నిన్యూస్:** జనవాణి కార్యక్రమంపై మీ అభిప్రాయం చెప్పండి?
**పృథ్వి:** అధికారంతో అణిచివేత పేట్రేగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల గోడు వినిపించేందుకు జనవాణి దోహదపడింది. జనవాణితో ఏపీ ప్రజల్లో ఒక ధైర్యాన్ని జనసేన నింపగలిగింది.

**శతఘ్నిన్యూస్:** దేశంలో ఏ పార్టీ చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం గురించి మీ అభిప్రాయం?
**పృథ్వి:** ఇది చాలా గొప్ప కార్యక్రమం అని చెప్పాలి. దేశ వ్యాప్తంగా ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తలకు ఇలాంటి భరోసా కల్పించలేదు. ఈ సభ్యత్వ కార్యక్రమంతో అధినేతకి జనసైనికుల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనం.



**శతఘ్నిన్యూస్:** జనసేన తరపున మీరు చేసినటువంటి కొన్ని కార్యక్రమాలను తెలుపగలరు?
**పృథ్వి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనసేన తరుపున ఎన్నో పోరాటాలు చేసాను. ముఖ్యంగా మా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకై ప్రజల తరుపున నిరంతరం పోరాడటం జరిగింది. ఫైర్ స్టేషన్, డిగ్రీ కాలేజీ, అమరవీరుల స్థూపం తీసుకురావడంలో జనసేన ముఖ్య పాత్ర పోషించింది.

**శతఘ్నిన్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశంతో పొత్తుపై మీ అభిప్రాయం చెప్పండి?
**పృథ్వి:** ఏపీ ప్రజలకు ఇది శుభపరిణామం. అనుభవం ఉన్న టీడీపీ, ఉడుకు రక్తంతో ఉరకలేస్తున్న జనసేన ఒకటిగా వస్తే నియంత జగన్ పాలన నుండి ఏపీకి విముక్తి వస్తుంది. లేదంటే ఏపీ మరో బీహార్ అవుతుంది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 16 అక్టోబర్ 2023




**శతఘ్నిన్యూస్:** మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

**పృధ్వి:** తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. జనసేన అన్ని విధాలుగా పోటీకి సిద్ధంగా ఉంది. దసరా నుండి క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్ళడానికి స్పష్టమైన ప్రణాళిక ఉంది.



# జనవాణితో ఏపీ ప్రజల్లో ఒక ధైర్యాన్ని జనసేన నింపగలిగింది

**శతఘ్నిన్యూస్:** 2024లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

**పృధ్వి:** తెలుగు ప్రజల్లో చైతన్యం వచ్చింది. ప్రజల పక్షాన ఎవరు ఉన్నారని వారు గుర్తించారు. అలోచించి నిర్ణయం తీస్కుంటారని ఆశిస్తున్నాను.

**శతఘ్నిన్యూస్:** జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? ఈ విషయాన్ని మీరు ఎలా అధిగమించాలని ప్రయత్నిస్తున్నారు?

**పృధ్వి:** పెట్టుబడిదారులకు పుట్టిన విష పుత్రికలే ఈ పత్రికలు అని శ్రీ శ్రీ గారు చెప్పినట్లు ప్రస్తుతం ఆధిపత్య పార్టీల గుప్పిట్లో మెజారిటీ మీడియా సంస్థలు ఉన్నాయి. కానీ ఈరోజుల్లో సోషల్ మీడియా చాలా పవర్ ఫుల్ పాత్ర పోషిస్తుంది. జనసేనకు సోషల్ మీడియానే కొండంత బలం.

**శతఘ్నిన్యూస్:** శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**పృధ్వి:** ఈరోజుల్లో ఉన్న ఆధిపత్య మీడియాను తట్టుకొని నిలబడి, నిజాయితీగా ఉన్న జనసేన వైపు అండగా ఉంటున్న శతఘ్ని న్యూస్ యాజమాన్యానికి అభినందనలు.




**శతఘ్నిన్యూస్:**పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

**పృధ్వి:** ఈరోజుల్లో ఉన్న ఆధిపత్య నియంత పాలనను అంతమొందించాలని జనసేనపార్టీ నడుంబిగించింది. రాజకీయ మార్పుకు ప్రజలు భాగస్వాములు కావాలి. తెలుగు ప్రజలందరు జనసేనకు అండగా ఉండాలని కోరుకుంటున్నాను.

**శతఘ్నిన్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్నిన్యూస్ టీం తరపున ధన్యవాదములు గాదె పృథ్వి గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.**













# నా సేన కోసం నా వంతు..!

## ఒక్కసారి ఆలోచించు సైనికా..!

అధినేత బలంగా ప్రజలలోకి వెళ్ళాలంటే పార్టీ ఆర్ధికంగా బలపడాలి.
పార్టీని ఆర్ధికంగా బలోపేతం చేసేందుకు లక్ష మంది నెలకు
రూపాయలు 100/- డొనేట్ చేస్తే కోటిరూపాయలు అవుతుంది.
అధినేత చేస్తున్న మహాయజ్ఞానికి నీ సహకారం చాలా అవసరం.

జనసేన కోసం విరాళాల కార్యక్రమ విధానము మరియు ఉద్దేశ్యం:

1. ప్రస్తుతమున్న ఓటుకు నోటు సంస్కృతి నుంచి ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ కోసం ముందుకొచ్చి నోటిచ్చి మరియు ఓటేసే ఒరవడికి నాందిగా...

2. ఈ కార్యక్రమంలో కలిసొచ్చే ప్రతీ జనసైనికుడు, వెచ్చించగలిగినంత మొత్తాన్ని ప్రతీ నెల పార్టీ అకౌంట్ కి

**To Donate: https://janasenaparty.org/donations**

Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No:30061010011894
Beneficiary Address : Plot NO-12, Road NO-72, Prashashan Nagar , Jubilee Hills, Hyderabad, Telangana -500033.
Beneficiary Bank Name and Address: Canara Bank, Banjara Hills, Hyderabad
IFSC Code: CNRB0013006
Canara Bank SWIFT Code: SYNBINBB122

పంపించి, విరాళం రశీదు ఈ Facebook JANASENA donors group
Post your Donation Screenshot here:
https://m.facebook.com/groups/276587764898580/?ref=share
మరియు JANASENA donors WhatsApp communityలో మీ అసెంబ్లీ నియోజకవర్గ గ్రూప్‌లో కూడా షేర్ చేయండి. (WhatsApp communityలో చేరడానికి Facebook group admin కి ping చెయ్యండి)

3. ఈ విరాళాల వివరాలన్నిటిని క్రోఢీకరించి ప్రచురించడం జరుగుతుంది. దానివలన ఉపయోగమేమిటంటే,

* ₹100 లు ఇచ్చిన జనసైనికుడికి కూడా ఎంత పెద్దమొత్తంలో తను బాగస్వామో తెలుస్తుంది.
* అదేవిధంగా, నేనిచ్చే తక్కువమొత్తం పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందిలే అని వదిలేయకుండా, మద్దతు కొనసాగించే విధంగా ప్రోత్సహించడం.
* జనసైనికులందరు కలిసికట్టుగా కృతనిశ్చయంతో పనిచేస్తే దాని ప్రభావమెంతనేది తెలియజేయడము.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 16 అక్టోబర్ 2023

